


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :86 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శుక్రవారం 02 జనవరి 2026

## సుదర్శన చక్ర' రూపకల్పన బాధ్యత

# డీఆర్డీవోదేనని వెల్లడి

**- డీఆర్డీవో 68వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్**

**-ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్డీవో ఆయుధ వ్యవస్థలది కీలక పాత్ర అని ప్రశంస'**

**- రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్‌ను సంస్థ బలోపేతం చేస్తోందని వ్యాఖ్య**

**-ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని మరింత ప్రోత్సహించాలని సూచన**



రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) 68వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంస్థ సేవలను కొనియాడారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' సమయంలో డీఆర్డీవో అభివృద్ధి చేసిన ఆయుధ వ్యవస్థలు నిర్ణయాత్మక పాత్ర పోషించాయని, మన దేశీయ ఆయుధాల సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసిందని అన్నారు. ఇది సంస్థ నిబద్ధతకు నిదర్శనమని ప్రశంసించారు.గురువారం ఢిల్లీలోని డీఆర్డీవో ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన 'సుదర్శన చక్ర' రూపకల్పనలో డీఆర్డీవో కీలక పాత్ర పోషించనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కింద దేశంలోని కీలక సంస్థాపనలకు పూర్తిస్థాయి వైమానిక రక్షణ కల్పించే బాధ్యతను డీఆర్డీవోకు అప్పగించినట్లు తెలిపారు. ఆధునిక యుద్ధంలో ఎయిర్ డిఫెన్స్ ప్రాముఖ్యతను ఆపరేషన్ సిందూర్ సమయంలో చూశామని, ఈ లక్ష్యాన్ని డీఆర్డీవో త్వరగా సాధిస్తుందని తాను నమ్ముతున్నట్లు చెప్పారు.రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, సాయుధ బలగాలకు అత్యాధునిక సాంకేతికతను అందించడంలో డీఆర్డీవో చేస్తున్న కృషి అమోఘమని అన్నారు. డీఆర్డీవో శాస్త్రవేత్తల అచంచలమైన నిబద్ధత, శాస్త్రీయ నైపుణ్యం దేశ రక్షణ సన్నద్ధతకు మూలస్తంభాలని పేర్కొన్నారు.ప్రైవేట్ రంగం, విద్యాసంస్థలు, స్టార్టప్‌లతో కలిసి పనిచేయడం ద్వారా దేశంలో ఒక బలమైన రక్షణ పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతోందని అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆవిష్కరణలపై దృష్టి సారిస్తూ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని మరింత పెంచే మార్గాలను అన్వేషించాలని ఆయన సూచించారు. నిరంతరం నేర్చుకుంటూ, భవిష్యత్ టెక్నాలజీలకు అనుగుణంగా సన్నద్ధంగా ఉండాలని డీఆర్డీవో శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు

## అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ..

# ఏపీ సర్కార్‌కు హైకోర్టు నోటీసులు

**-ఆక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ ఉత్తర్వులు రద్దు చేయాలంటూ హైకోర్టులో పిల్ పూర్తి వివరాలతో కౌంటర్లు**

**-దాఖలు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించిన ధర్మాసనం-విచారణ నాలుగు వారాలకు వాయిదా**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల అనధికార, అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు చట్ట సవరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ప్రకాశం జిల్లా, చంద్రారెడ్డిపల్లె గ్రామానికి చెందిన చిన్నబోయిన హరికృష్ణ హైకోర్టును ఆశ్రయించారు.హరికృష్ణ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు స్పందిస్తూ విచారణకు స్వీకరించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పురపాలక, పంచాయతీరాజ్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శులు, పురపాలక శాఖ కమిషనర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్లకు నోటీసులు జారీ చేసింది.కేసు విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌ల ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది.

# నేటి నుంచి ఇంటింటికీ కొత్త పాస్‌బుక్‌ల పంపిణీ



ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు, భూ యజమానులకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరంలో కీలకమైన శుభవార్త అందించింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లకు తీవ్ర ఆటంకంగా మారిన 22ఏ నిషిద్ధ జాబితా నుంచి 5 రకాల భూములను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం తన శాఖలో తొలి సంతకం చేశారు.మంత్రి ఆదేశాల ప్రకారం, ప్రైవేట్ పట్టా భూములను 22ఏ జాబితా నుంచి సంపూర్ణంగా తొలగించారు. ఈ భూములకు సంబంధించి ఎవరైనా దరఖాస్తు చేసినా లేదా చేయకపోయినా, అధికారులే సుమోటోగా చర్యలు తీసుకుని జాబితా నుంచి తొలగించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, సరైన పత్రాలు ఉన్న మాజీ, ప్రస్తుత సైనిక ఉద్యోగుల భూములతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల భూములను కూడా ఈ నిషిద్ధ జాబితా నుంచి మినహాయించాలని ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన భూములపై త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘం (జీవోఎం)లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, భూ యజమానుల హక్కులను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని వివరించారు. ఫ్రీహోల్డ్ భూములపై రెండు నెలల్లో సానుకూల నిర్ణయం తీసుకుంటామని, ఫిబ్రవరి నుంచి దీని అమలు ప్రారంభమవుతుందని హామీ ఇచ్చారు. జనవరి 2 నుంచి ఇంటింటికీ వెళ్లి రైతులకు కొత్త పాస్‌బుక్‌లు అందజేయనున్నట్లు ప్రకటించారు.భూ అక్రమాలను అరికట్టేందుకు ఆధార్‌తో సర్వే నంబర్‌ను అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందని, దీని కోసం ప్రత్యేక యాప్‌ను కూడా తీసుకువస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. భూ వివాదాల్లో తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులకు, భూ యజమానులకు పెద్ద ఊరట లభించనుంది. భూ లావాదేవీలు ఇకపై సులభతరం అవుతాయని అంచనా వేస్తున్నారు.

# దేశం అందరిదీ.. కులమతాలకు అతీతంగా ఉండాలి: మోహన్ భగవత్

**సామాజిక సామరస్యంపై ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు**

**దేశం అందరిదని కులమతాలకు అతీతంగా ఉండాలని పిలుపు**

**భగవత్ వ్యాఖ్యలను స్వాగతించిన బీజేపీ, శివసేన నేతలు**

**డెహ్రాడూన్ ఘటన నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న వ్యాఖ్యలు**




సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి ఏంజిల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన స్ఫూర్తితో మాట్లాడారని కొనియాడారు. సమాజాన్ని ఏకం చేస్తూ, భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా అందరినీ కలుపుకుపోవడమే తమ విధానమని తెలిపారు.బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ స్పందిస్తూ.. భారత్‌లో నివసిస్తూ 'వందేమాతరం' అనే ప్రతి ఒక్కరూ భారతీయులేనని, విశాల దృక్పథంలో హిందువులేనని అన్నారు. మతం ఏదైనా భారత్‌ను తమ మాతృభూమిగా భావించే వారందరూ భారతీయులేనని, భగవత్ వ్యాఖ్యలు అక్షర సత్యమని పేర్కొన్నారు. శివసేన నేత షైనా ఎన్‌సీ కూడా భగవత్ పిలుపును స్వాగతించారు. గుడి, మంచినీటి వనరులు, శ్మశానవాటికల వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎవరిపైనా వివక్ష ఉండకూడదని, అందరికీ సమాన ప్రవేశం ఉండాలని ఆమె గుర్తుచేశారు. నిజమైన సామరస్యం వివక్షను వీడటంతోనే మొదలవుతుందని భగవత్ స్పష్టం చేశారు.

## తెలంగాణ ప్రజల గుండెల్లో

# కేసీఆర్,గులాబీ జెండా శాశ్వతం

**క్యాలెండర్‌లో తేదీలు మారుతున్నాయి కానీ ప్రజల జీవితాలు మారడం లేదన్న కేటీఆర్**

క్యాలెండర్‌లో తేదీలు, సంవత్సరాలు మారుతున్నాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసిన ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జీవితాల్లో మార్పులు ఏమో గానీ, తెలంగాణ రాకముందు రోజులు మళ్లీ కనిపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎసస్ పార్టీ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రం రెండు సంవత్సరాలుగా అభివృద్ధి వైపు కాకుండా తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు, కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు ఉన్న పరిస్థితులు తిరిగి వస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రంతో, సమైక్యవాదులతో కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ సాధించామని అన్నారు.కేసీఆర్ పదేళ్ల కాలంలో తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెట్టిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బలంగా గళమెత్తారని కేటీఆర్ అన్నారు. గెలుపోటములు శాశ్వతం కాదని, తాత్కాలికమని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా శాశ్వతమని అన్నారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆట అయితే, బీఆర్ఎస్‌కు సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమని అన్నారు.కేంద్రం, రాష్ట్రం కలిసి, రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజల దీవెన, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదని కేటీఆర్ అన్నారు. 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని, ఆ దిశగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



# కార్యకర్తల ఆత్మీయతను మరువలేను

## -వైయస్సార్సీపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొట్టు నాగేంద్ర

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పార్టీ కార్యకర్తలు తనపై చూపిస్తున్న ఆత్మీయతను అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనని వైయస్సార్సీపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొట్టు నాగేంద్ర పేర్కొన్నారు. స్థానిక తన కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని 2029 ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు సమిష్టిగా పనిచేస్తారని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి మరింత చేరువుగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొట్టు తాతాజీ, పార్టీ నాయకులు కట్ట నాగరాజు, బొద్దాని శ్రీను, కను పూరి ఉదయభాస్కర్, రమణ, మారుతి, మురళి ఆరిమిల్లి రవి, కండిలి రాజేష్, సబిత, గోపి పాల్గొన్నారు.



## మిరాకిల్ మినిస్ట్రీస్‌లో క్రిస్మస్ నూతన సంవత్సర వేడుకలు

ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత:మండలంలోని తిరుమాలి గ్రామంలో మిరాకిల్ మినిస్ట్రీస్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలను పాస్టర్ పి.ప్రవీణ్ పాల్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ పాల్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఎటువంటి కష్టాలు లేకుండా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకలలో మిరాకిల్ మినిస్ట్రీస్ సోషల్ వెల్ఫేర్ యూత్ సభ్యులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కాలనీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు... జంపని వెంకటేశ్వరరావుకు సత్కారం...

గణపవరం అక్షర విజేత గణపవరం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు జంపని వెంకటేశ్వరరావు కు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంబేద్కర్ కాలనీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు జంపనివెంకటేశ్వరావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గణపవరం గ్రామం అంబేద్కర్ కాలనీలో పెనుమల రుద్రయ్య పెనుమాల పెదబాబు పెనుమల పౌలు జంపని వెంకటేశ్వరావు ను కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారికి పుష్పగుచ్ఛం అందజేసి, మిఠాయిలు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కాలనీ లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి టైల్స్ మార్బుల్ గ్రానైట్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



అక్షర విజేత: తుని/పాయకరావుపేట శ్రీ భద్రకాళి టైల్స్ మార్బుల్ గ్రానైట్ వర్కర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తుని భద్రకాళి అమ్మవారి ఆలయం వద్ద నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టైల్స్ షాప్ ఓనర్స్ గరగా సీతారాం, పొడగట్ల శ్రీను, దేగల నానాజీ, తోట శ్రీను పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, సభ్యులు ఐక్యతతో కలిసి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సంఘానికి అన్ని విధాలా తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులకు నూతన సంవత్సర క్యాలెండర్లు, స్పీడ్ బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వెలగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దాసరి విజయ్, సెక్రటరీ వనమాల రాంబాబు, జాయింట్ సెక్రటరీ సిద్ధన సతీష్, కోశాధికారి గర్లంక శివతో పాటు సాధు దుర్గాప్రసాద్, చందక మణిలోవకృష్ణ, పొన్నగంటి ఈశ్వరరావు, బొడ్డు రామకృష్ణ, అన్నవరం సోంబాబు తదితరులు పాల్గొన్నారు.





## ఉమ్మిడి వెంకట్రావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు

ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత :పట్టణంలోని స్థానిక షిరిడినగర్ లో బిజెపి కాకినాడ జిల్లా పూర్వ ఉపాధ్యక్షుడు,యు వి ఆర్ గ్రూప్ కంపెనీ చైర్మన్ ఉమ్మిడి వెంకట్రావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. ప్రతిపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల బిజెపి పార్టీ వివిధ హోదాలలో ఉన్న నాయకులు,యు వి ఆర్ కంపెనీ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండలం ప్రెసిడెంట్ లౌడ్ శ్రీను,మాజీ ప్రెసిడెంట్ ఊట శ్రీను,ఏలేశ్వరం మండలం నాయకులు గరికి నాగు,ప్రతిపాడు మండల ప్రధాన కార్యదర్శి నానిబిల్లి శ్రీనివాస్, ఏసుబాబు,గణేష్,ఎనుముల రాజా తదితరులు పాల్గొన్నారు.

## సద్భావనతో అభివృద్ధి సాధిద్దాం -ఎమ్మెల్యే బొలిశెట్టి





తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: కొత్త సంవత్సరంలో, సరికొత్త ఆలోచనలతో, సద్భావనతో అభివృద్ధిని సాధిద్దామని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భారీ సంఖ్యలో కూటమి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం భారీ గా నిధులు కేటాయిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి,కృషి చేస్తున్నామన్నారు. నియోజక వర్గంలో గత ప్రభుత్వ హయాంలో ధ్వంస మైన రోడ్లన్నిటిని పూర్తిస్థాయిలో నిర్మిస్తున్నామని తెలిపారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందరూ సహకరించాలని ఆయన కోరారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ ఖతీర్ కౌసర్ భాను, తాడేపల్లిగూడెం ఎంఆర్ఓ సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, పెంటపాడు డిప్యూటీ ఎమ్మార్వో సీతారత్నం, ఈతకోట తాతాజీ,తోట రాజా,వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, మద్దాల మణికుమార్, వివిధ శాఖల అధికారులు, వీర మహిళలు కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



తాడేపల్లిగూడెం, భీమవరం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ క్యాంప్ కార్యాలయంలో ఆయన కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా నుంచి నలుమూలల నుంచి బిజెపి నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున శ్రీనివాస్ వర్మకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శివ నారాయణ రెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, రాష్ట్ర భావన నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి పలువురు ఆర్డీవోలు డిఎస్పీలు సీఈలు తాసిల్దార్లు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ మరియు అధికారులకు అడపా మోహన్ మాదిగ నూతన సంవత్సర శుభాకాంక్షలు

చిలకలూరిపేట అక్షర విజేత 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం ఆయన జిల్లా రెవెన్యూ అధికారి ఏకా మురళి, నరసరావుపేట ఆర్డీఓ మధులత, మరియు జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాజేశ్వరమ్మలను విడివిడిగా కలిశారు. వారికి పండ్లను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులందరూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, సామాజిక సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడంలో కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. వీరితోపాటు బిజెపి నాయకులు బందెల శ్రీనివాసరావు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఏపీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు...

### - అడపా అశోక్ కుమార్‌కు సత్కారం...

చిలకలూరిపేట అక్షర విజేత పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లోని ఏపీ యూ డబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మీడియా ప్రతినిధులు అశోక్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, చిలకలూరిపేట నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఉప్పల సుభాని, సాక్షిత ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో తోట మల్లికార్జున రావు కలిసి అడపా అశోక్ కుమార్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారికి పుష్పగుచ్ఛం అందజేసి, మిఠాయిలు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీయూ డబ్ల్యూజే కుటుంబ సభ్యులు పెనుమళ్ళ మనోహర్ ఒక ప్రత్యేక చొరవ తీసుకున్నారు. యూనియన్ బలోపేతానికి మరియు సభ్యుల గుర్తింపు కోసం ప్రతి ఒక్క సభ్యునికి అందించాలని కోరుతూ ప్రత్యేకంగా రూపొందించిన టోపీలను కమిటీ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు గూడూరు సుబ్బు ,పెనుమల మనోహర్, కొనికి సాంబశివరావు, నరసింహ శ్రీకాంత్ మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# మళ్ల ను కలిసిన కాళ్ళ మురళి

అక్షర విజేత గోపాలపట్నం:: నూతన సంవత్సరం సందర్భంగా 89 వ వార్డు వైఎస్సార్ సీపీ యూత్ ప్రెసిడెంట్ కాళ్ళ మురళి పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్చార్జి మళ్ల విజయ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా విజయ ప్రసాద్ మాట్లాడుతూ వార్డు లొ పార్టీ ప్రతిష్ట పెంచెలా కష్టపడి పనిచేయాలని అటువంటి వారికి పార్టీలొ మంచి భవిష్యత్తు ఉంటుందంటూ మురళి ని భుజం తట్టి ప్రోత్సహించారు,అలాగే మురళి మాట్లాడుతూ నాకు వార్డు యూత్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించిన విజయ ప్రసాద్ కు,దొడ్డి కిరణ్ కు ఋణపడి ఉంటానని పార్టీ కొరకు నిరంతరం శ్రమిస్తానని అన్నారు.



## శరగడం ఇంట నూతన సంవత్సర సందడి

అక్షర విజేత పెందుర్తి:: వైఎస్సార్ సీపీ సీనియర్ నేత ఎస్ ఎస్ సి ఎల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,మన్యం జిల్లా పరిశీలకులు శరగడం చిన్న అప్పలనాయుడు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి,పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు,ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా అప్పలనాయుడు అందరినీ పేరు పేరునా పలకరించి శుభాకాంక్షలు తెలుపుతూ మీరు నాయందు చూపిస్తున్న అభమానానికి వాత్సల్యానికి సదా ఋణపడి ఉంటానని పార్టీ పరంగా గాని వ్యక్తి గతంగా గాని మీకు ఎలాంటి సహాయం కావాలన్నా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.



## గొల్లపూడి త్రిమూర్తులు పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు రగ్గులు, దుప్పట్లు పంపిణీ

ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత : పట్టణంలోని వృద్ధులకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గొల్లపూడి త్రిమూర్తులు పుట్టినరోజు సందర్భంగా గురువారం దుప్పట్లు,రగ్గులు పంపిణీ చేశారు. ఈ మీడియాతో సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ పట్టణంలోని సుమారు 50 మంది వృద్ధులకు దుప్పట్లు రగులు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే సొసైటీ ఆఫీస్ వద్ద ఎప్పటినుంచో అనారోగ్యంతో బాధపడుతున్న అచ్చిబాబుకు బియ్యం,నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా చేయడం వల్ల మనసుకు చాలా ఆనందంగా ఉందని,మానవసేవే మాధవసేవ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్,బుగత శ్రీనివాస్, వివేకానంద సేవాసమితి సభ్యులు, డొక్క సీతమ్మ సేవా సమితి సభ్యులు,వాగు బద్రిస్,పసుపులేటి శ్రీను,నానాజీ,రాకేష్,బుజ్జిబాబు, ప్రసాద్,నాలం శ్రీను,శంకర్,సిరి కృష్ణ, గోవిందు,పి.రాజు,దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



విజేత

శుక్రవారం 02 జనవరి 2026

## ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కు మరియు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకురాలు కదిరి కోట బతుకమ్మ





అక్షర విజేత ఎమ్మిగనూరు: ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి కి మరియు కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పెద్దలు చంద్రశేఖర్ నూతన సంత్సరం శుభాకాంక్షలు తెలిపిన కదిరి కోట బతుకమ్మ అభివృద్ధికి మారుపేరు గాంచిన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం. అయితే ఈ నియోజకవర్గ అభివృద్ధికి నిదర్శన మైనటువంటి ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ని శాలువా తో సన్మానించి ఈ రోజున నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అభివృద్ధికి చిరుత పులి లాంటి అడుగులు వేస్తూ ప్రజలను ఆకర్షనీయమైనా మనసుతో ఆకట్టుకుంటూ వేలాది ప్రజల గుండెల్లో పాతుకుపోయినటువంటి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డికి మరియు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు సుమల చార్లెస్ మరియు సుశీలమ్మ, రాజు మరియు తదితరులు పాల్గొన్నారు

## అరకు టిడిపి ఇన్చార్జి కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేత కిల్లో శ్యామ్..

అక్షర విజేత అరకులోయ.. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గము ఇన్చార్జి విజయనగరం ఆర్టీసీ రీజినల్ చైర్మన్ సియ్యరి దొన్ను దొర గారి నివాసంలో గురువారం ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చి అందించి దుస్సాలతో సన్మానించి నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలియపరచిన అరకు వేలి మండల టిడిపి సీనియర్ నేత కిల్లో శ్యామ్. ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో విజయదశగా దూసుకుపోతుందని ఈ



రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో చిన్నలబుడు పంచాయితీ టిడిపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ గెమ్మెలి చిన్న, గొల్లూరి రాజు, మజ్జి నారాయణ, తదితరులు పాల్గొన్నారు,

## మంత్రాలయం జనసేన పార్టీ ఆఫీస్ నందు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు కార్యకర్తలతో పాల్గొన్న మంత్రాలయం మండల జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మణ్



అక్షర విజేత మంత్రాలయం: ఈరోజు కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం టౌన్ లోమంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్,రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న ఇంటి ఆవరణలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. తధానంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ జనసేన పార్టీ మండల అధ్యక్షులకు, జనసేనపార్టీ నాయకులకు, కార్యకర్తలకు సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మంత్రాలయం నియోజకవర్గం ప్రజలకు సందేశం ఇస్తూ అందరూ ఆయురారోగ్యాలతో, సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో సుఖ జీవనం సాగించాలని ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని, రాఘవేంద్ర స్వామిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రివర్యులు, కె పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు సారథ్యంలో స్వర్ణాంధ్ర ప్రదేశ్ దిశగా అభివృద్ధి పథంలో దూసుకు వెళుతుందని వాల్మీకి లక్ష్మన్న తెలిపారు. ఈ 2026 కొత్త సంవత్సరంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని సంక్షేమ పథకాలు సూపర్ గా అమలు చేస్తున్నారని వాల్మీకి బి లక్ష్మన్న ధీమా వ్యక్తం చేశారు. తదనంతరం జాలాడి జైపాల్ కొత్త సైకిల్ మోటార్ను వాల్మీకి బి లక్ష్మన్న చేతుల మీదుగా పని చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్ద పెడబూర్ జనసేన పార్టీ మండల అధ్యక్షులు జి బజారి ( అబ్రహం ), కోసిగి జనసేన పార్టీ మండల అధ్యక్షులు సి వీరారెడ్డి, కౌతాళం మండల నాయకులు చిన్న, ఎర్రి స్వామి, వై నాగేష్, ఈరన్న, ఏసోబు మరియు కోసిగి మండలం నుంచి కరీం స్వామి, నరసింహులు, పెద్ద కడబూర్ మండలం నుంచి పెద్ద కడూరు సింగల్ విండో డైరెక్టర్ ఎస్ అనిమేష్, ఉపాధ్యక్షుడు ఆలీ భాష, ప్రభుదాస్, లింగన్న, జైపాల్, బంగారయ్య మరియు మంత్రాలయం మండలం నుంచి మంత్రాలయం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బివి రవిచంద్ర, మిడిల్దిన్ని రాగు, గిడ్డయ్య, పవన్, దుల్లయ్య, వెంకటేష్, అడవి రాగు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిపైన తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి-. కె వి పి ఎస్ డిమాండ్



అక్షర విజేత ఎమ్మిగనూరు: దళితుల పైన దాడి చేసిన వారిపై తక్షణ మే ఎస్సీ ఎస్టిఅట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ జయరాజు, కె వి పి ఎస్ ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న, చర్మ కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుమాల ఆందోని, టౌన్ ప్రెసిడెంట్ సుమాల రాజు లు డిమాండ్ చేశారు నిన్నటి దినమున మంత్రాలయం మండలం బూదురు గ్రామానికి చెందిన మాదిగ యువకుల పైన విజయ్, చిన్న, గాబ్రెల్ , లు పై నిన్న రాత్రి చికెన్ కొట్టు దగ్గర చాకలి నరేష్ కులవ రక్షక అంటరానితనం చూపించి కత్తితో అత్యాయత్నం చేసి కత్తితో వీరవివాహం చేయడం జరిగింది. అలాంటి వారి పైన తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు అలాగే ప్రభుత్వాలు మారిన దళితుల తలరాతలు మారడం లేదని ఎక్కడ చూసినా దళితులపైన దాడులు దౌర్జన్యాలు అంటరానితనం వివక్ష రాష్ట్రంలో విపరీతంగా ఉందని వారు అన్నారు అలాగే నందవరం మండలం నది కైరవాడి గ్రామంలో దళితులైనటువంటి కోర్నెలు , శివకుమార్ ల పై కర్రలతో దాడి చేసి తలలు పగలగొట్టి రక్త



గాయాలు చేసిన నటువంటి గొల్ల నాగరాజు, మహబూబ్ బాషా, వడ్డే వీరేష్, వడ్డే రాములు, గొల్ల కోటి, వడ్డే శివ, ఈడిగ వేణు, బోయ పవన్, తెలుగు కాశి, తెలుగు రమేష్ లు వీరందరూ కలిసి దళితులపై విరుచుకుపడే వచ్చినటువంటి వారిని పైన కర్రలతో బీభత్సం చేస్తా ఉంటే ఎక్కడ వాళ్ళ అక్కడ భయంతోరై ఎవరు కూడా దగ్గరకు రానివ్వకుండా వారిద్దరపైన దాడి చేసి గాయపరిచే నటువంటి వారిపైన తక్షణమే ఉన్నతాధికారులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఇలాంటి దాడులు పునరావతం కాకుండా చూడాలని వారు అన్నారు గాయపడిన దళితులకు మురుగైన చికిత్స అందించాలని ఎమ్మిగనూరు గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్ కు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కె వి పి ఎస్.నాయకులు ఎం గుండప్ప , స్వామి దాస్ , గంగన్న , తదితరులు గాయపడిన వారిని పరామర్శించడం జరిగింది

# ప్రజలకు లోటు లేకుండా నియోజకవర్గ అభివృద్ధి : ప్రత్తిపాటి

**- బైపాస్ నిర్మాణం.. కొండవీడు కోట అభివృద్ధితో పాటు.. 100 పడకల ఆసుపత్రి, ముస్లిం బాలికల పాఠశాల, ఎస్సీ, బీసీ గురుకులాలు, కేంద్రీయ విద్యాలయం తీసుకొచ్చాం.**

**- స్థానిక సంస్థల ఫలితాలతో రాష్ట్రంలో వైసీపీ అడ్రస్ గల్లంతే-కూటమిశ్రేణులు, అభిమానులతో నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి**

**అభిమానుల ఆనందోత్సాహల మధ్య భారీ కేక్ లు కట్ చేసి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే**



2025లో కష్టాలు, సవాళ్లను అధిగమించి మరీ కూటమిప్రభుత్వం సూపర్ -6 ను సూపర్ హిట్ చేసిందని, ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు.. చెప్పనివాటిని కూడా అమలు చేసిన ఏకైక నాయకుడు దేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లు సుపరిపాలనే ధ్యేయంగా 2025లో ప్రజలకు ఎనలేని మేలు చేశారన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కూటమిశ్రేణులు, ప్రజలు, అభిమానుల సమక్షంలో తన నివాసం వద్ద కోలాహలంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.. అభిమానులు తీసుకొచ్చిన 360, 200కిలోల కేక్ ను కట్ చేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు వేలాదిగా వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన ప్రత్తిపాటి. అందరితో ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా అభిమానులు భారీ గజమాలతో ప్రత్తిపాటి సన్మానించి, తమ అభిమానం చాటుకున్నారు. వేడుకలకు తరలి వచ్చిన అశేషాభిమానులు, ప్రజల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. స్థానిక ఎన్నికల ఫలితాలతో రాష్ట్రంలో వైసీపీ అడ్రస్ గల్లంతు కావాలిఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పినట్టు.. కూటమిప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో కొనసాగాలన్న ప్రత్తిపాటి... స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పుతో రాష్ట్రంలో వైసీపీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. గత పాలకుల అవినీతి, విధ్వంసం.. వారు చేసిన పాపాలకు ప్రతిగా నియోజకవర్గ ప్రజలు శాశ్వతంగా కూటమి పార్టీలనే ఆదరించాలని, ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి అవాక్కయ్యేలా చిలకలూరిపేటలో చిరకాలం టీడీపీ జెండానే ఎగరాలని ప్రత్తిపాటి సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరుశాతం నియోజకవర్గంలో ఏకపక్షంగా ఎన్నికలు జరగబోతున్నాయన్న ప్రత్తిపాటి.. మరలా వైసీపీ పాలనను ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించడానికి సిద్ధంగా లేరన్నారుప్రజలకు ఏ లోటూ లేకుండా నియోజవకర్గ అభివృద్ధి..చిలకలూరిపేట నియోజకవర్గంలో ఏ లోటూ లేకుండా ప్రజలకు అభివృద్ధిని చేరువచేశామని, జాతీయ రహదారి బైపాస్ విస్తరణతోపాటు, కొండవీడు కోట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు ప్రత్తిపాటి చెప్పారు. అమృత్ పథకం రెండు విడతల్లో భాగంగా పట్టణాభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలకోసం 100పడకల ఆసుపత్రి, 1000 మంది సామర్థ్యంతో ముస్లిం మైనారిటీ బాలికల పాఠశాల, ఎస్సీ, బీసీ గురుకుల పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశామన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు, వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ప్రారంభించిన అభివృద్ధి పనులన్నింటినీ ఈ ప్రభుత్వంలోనే పూర్తిచేస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.ఓర్పు ..సహనం.. క్రమశిక్షణతో ఉంటే పదవులు వెతుక్కుంటూ వస్తాయి.. పదవులకోసం కూటమిశ్రేణుల ఆదుర్దా, ఆరాట పడాల్సిన పనిలేదని, పార్టీలకోసం క్రమశిక్షణతో పనిచేస్తూ, నిత్యం ప్రజల్లో ఉండేవారిని వెతుక్కుంటూ పదవులు వస్తాయన్నారు. ఓర్పు, సహనంతో ఉన్న వారికి ఎప్పటికీ అన్యాయం జరగదన్నారు. చంద్రబాబు నాయకత్వం 15 ఏళ్లు ఉంటే, ప్రతి కార్యకర్త జీవితానికి విస్తృత ప్రయోజనం కలుగుతుందన్నారు. కూటమిశ్రేణులు ప్రభుత్వ పనితీరు, చంద్రబాబు, లోకేశ్ ల కష్టం, పవన్ కల్యాణ్ ఆలోచనల్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళితే, రాష్ట్రంలో మరేపార్టీ బతికి బట్టకట్టదన్నారు. 2026 ప్రజలకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని అందించడంతో పాటు.. రాష్ట్ర ఆదాయం పెరిగి, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి ఆకాంక్షించారు

## ఎన్టిఏ క్యాలెండర్ ఆవిష్కరించిన దొన్నుదొర.



అక్షర విజేత అరకులోయఅరకులోయ: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎన్టిఏ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోని అరకులోయలోని ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సియారి దొన్నుదొర క్యాంపు కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఎన్ టి ఏ కు సంబంధించిన 2026 ను క్యాలెండర్ను ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సియారి దొన్నుదొర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ ఏడాది ప్రతి ఒక్కరికి మరచిపోలేని మరపురాని సంవత్సరంగా మిగిలిపోవాలని ఆయన ఆకాంక్షించారు.కొత్త సంవత్సరం ఎన్నో ఆశలతో ఆశయాలతో అడుగుపెట్టమని ఆశయాలు,ఆశలు ఆనందాన్ని నింపే విధంగా ఉండాలని ఆయన కోరారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన జాతీయ టీచర్స్ అసోసియేషన్ కమిటీ ఉపాధ్యాయుల సమస్యల తో పాటు పాఠశాల అభివృద్ధికి కూడా కృషి చేయాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు కు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నేషనల్ టీచర్స్ అసోసియేషన్ మరింతగా బలోపేతం కావాలని కొత్త కొత్త కార్యక్రమాలు చేపడుతూ అందరి ఉపాధ్యాయుల మన్ననాలు అందుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నేషనల్ టీచర్స్ అసోసియేషన్ కమిటీలో అందరూ యువకులే ఉండడం వలన ఉత్సాహంతో పని చేయగలుగుతారని ఇది మంచి పరిణామం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసబాబు, నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి తెడబారీకి చినగెన్ను, అరకులోయ మండల మాజీ అధ్యక్షులు శెట్టి బాబురావు, ఎన్ టి ఏ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ సభ్యులు బోయిపల్లి సింహాచలం,మండ్యా కేడ్ పౌలు, ఉపాధ్యక్షులు బంటు అప్పలస్వామి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మొస్య సత్తిబాబు,సంయుక్త కార్యదర్శి జార్జేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు

## టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రశంస పత్రాన్ని అందుకున్న టీడీపీ బూత్ యూనిట్ ఇంచార్జ్ కమ్మరి విజయ్ కుమార్

అక్షర విజేత మంత్రాలయం మాధవరం గ్రామానికి చెందిన కమ్మరి విజయ్ కుమార్ టిడిపి బూత్ యూనిట్ ఇన్చార్జి గా వ్యవహరిస్తున్నారు. ఈయన గతంలో జరిగిన గడపగడపకు టిడిపి కార్యక్రమాన్ని తమ సహచరులతో కలిసి విజయవంతంగా పూర్తి చేసినందుకు టిడిపి పార్టీ అధిష్టానం నుంచి ఉత్తమ కార్యకర్త అనే ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ ప్రశంస పత్రాన్ని మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి చేతుల మీదుగా, వారి సోదరులు ఎన్ రఘునాథరెడ్డి, ఎం రామకృష్ణారెడ్డి సమక్షంలో అందుకోవడం చాలా సంతోషంగా ఉందని కే విజయ్ కుమార్ తెలిపారు



## శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నికలిసినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచిన పల్నాడు జిల్లా తెలుగు యువత నాయకులు నన్నపనేని టరీష్

గణపవరం అక్షర విజేత మా ప్రియతమ నాయకులు మాజీ మంత్రివర్యులు చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని వారి నివాసమునందు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచిన పల్నాడు జిల్లా తెలుగు యువత నాయకులు నన్నపనేని టరీష్ తెలియపరిచారు





# కడియంకు బెస్ట్ పోలీస్ స్టేషన్ అవార్డు.

కడియం'డియం పోలీస్ స్టేషన్‌కు బెస్ట్ పోలీస్ స్టేషన్ అవార్డు లభించింది. ఈ అవార్డును కడియం సి.ఐ అల్లు వెంకటేశ్వరరావు జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ చేతుల మీదుగా బుధవారం అందుకున్నారు. చట్టవ్యవస్థ పరిరక్షణ, నేరాల నియంత్రణ, సత్వర కేసుల పరిష్కారం, ప్రజలకు సకాలంలో సేవలు అందించడం, పోలీస్ స్టేషన్ పనితీరులో మెరుగుదల వంటి అంశాల్లో కడియం పోలీస్ స్టేషన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డుకు ఎంపికైనట్లు సిఐ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ కడియం పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారని భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో సేవలు అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని సూచిస్తూ అభినందించినట్లు సిఐ పేర్కొన్నారు.

## ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



కందుకూరు, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనవరి 4వ తేదీ ఆదివారం కందుకూరు పట్టణంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుంది. ప్రముఖ కంటి హాస్పిటల్ గుంటూరు పెదకాకాని శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో డాక్టర్లు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని పెదకాకాని ఆసుపత్రికి తీసుకువెళ్లి కంటి ఆపరేషన్లు చేయిస్తారు. కావున కంటి జబ్బులతో బాధపడేవారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి కోరుతున్నారు



## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపిన ఉన్నం కొండలరావు

కందుకూరు, :కందుకూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ చైర్మన్ గా 25 వా వార్డ్ టిడిపి నాయకులు ఉన్నం కొండలరావును నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఉన్నం కొండలరావు, గురువారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు చైర్మన్ పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ లో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్ర వాతావరణం ఉండేలా నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలని కొండలరావుకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు, అన్న క్యాంటీన్ కమిటీ సభ్యులు కాకుమాని ప్రవీణ్ పాల్గొన్నారు

## దాడికి గురైన వారిని పరామర్శించిన అళహరి సుధాకర్

కావలి, :డిసెంబర్ 31 వ తేదీ రాత్రి కావలి రూరల్



మండలం, రామచంద్రాపురం గ్రామములో అదే గ్రామానికి చెందిన వారు దాడిచేసారని తెలిసి గాయపడిన రాంబాబు, రమేష్ , బుజ్జయ్య, మరియు మహిళలను కావలి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వారిని నాయకులతో కలిసి పరామర్శించిన కావలి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అళహరి సుధాకర్ . సుధాకర్ కావలి రూరల్ సి ఐ తో మాట్లాడి దీనిపై విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకొని మళ్ళీ ఇలాంటి రౌడీ ఇజమ్ జరగకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు పొబ్బా సాయి, మస్తాన్, శ్రీను, రవి, కోడింగారి శ్రీను, మునిస్వామి, వెంకయ్య, వెంకీ, బాలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకల్లో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు..

**-చర్చిలకు నూతన సంవత్సరం కేక్ అందజేసిన టీడీపీ 19వ వార్డు ఇంచార్జ్ ఏగూరి చంద్రశేఖర్..**

కావలి, ;నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కావలి పట్టణంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆశీస్సులతో,కావలి పట్టణ 19వ వార్డు ఇంచార్జ్, నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏగూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వార్డులోని చర్చిలకు నూతన సంవత్సర కేకును అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, కావలి ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, శాంతియుతంగా ఉండాలని, పట్టణ అభివృద్ధి మరింత వేగవంతం కావాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తరఫున ప్రార్థనలు చేశారు.నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆనందాన్ని, శుభఫలితాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.ఏగూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ,"మతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా ఉండాలి. కావలి పట్టణం అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన ఆశీస్సులతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో 19వ వార్డు నాయకులు, చర్చిల పాస్టర్లు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విశ్వాసులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు..

## మంత్రాలయంలో భక్తి పరవశమైన పల్లకి సేవలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి ప్రజల సంక్షేమం కోసం శ్రీ రాఘవేంద్ర స్వామిని ప్రార్థించిన ఎమ్మెల్యే.**

జనవరి01..కావలి, ;కర్నూలు జిల్లా మంత్రాలయంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీ రాఘవేంద్ర స్వామి దేవస్థానంలో గురువారం ఘనంగా నిర్వహించిన పవిత్ర పల్లకి సేవా కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధిలో అత్యంత వైభవంగా జరిగిన ఈ పల్లకి సేవ భక్తుల మంత్రోచ్చారణలు, భజనల మధ్య ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్వామివారి పల్లకిని భక్తులతో కలిసి మోసే సేవలో పాల్గొనడంతో దేవస్థానం పరిసరాలు భక్తి పారవశ్యంతో మార్మోగాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారి సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, శాంతియుతంగా జీవించాలని, నియోజకవర్గం



సర్వతోముఖాభివృద్ధి సాధించాలని స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.పల్లకి సేవ అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామివారి ఆశీస్సులు స్వీకరించిన ఎమ్మెల్యే, ఈ పవిత్ర అనుభూతి తనకు ఎంతో ఆత్మసంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. నూతన సంవత్సర ఆరంభంలో స్వామివారి దర్శనం, సేవలోపాల్గొనడం శుభ సూచకమని పేర్కొన్నారు.ఈ పల్లకి సేవా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు..

## ప్రకాశం కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

ఒంగోలు, :ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు నియోజకవర్గం తిరిగి ప్రకాశం జిల్లాలో కలిసిన సందర్భంగా, కలెక్టర్ ను కలిసి శాలువాతో సత్కరించారు. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు



## యూ టి ఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, ఐక్య ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు టిడిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో చేపట్టే ప్రతి పని విజయవంతం కావాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, కందుకూరు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామా కొండపనాయుడు, చిత్తారి వెంకటేశ్వర్లు, వలేటివారిపాలెం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మన్నం మాధవరావు , సతీష్, పొన్నలూరు అధ్యక్షులు ఉన్నం వెంకటరావు, నాయకులు జి. రామకృష్ణ, కాట్రగడ్డ శ్రీను, గొర్రెపాటి మధు, మక్కెన రమేష్ , రావెళ్ళ సుధాకర్, ఎం. కోటేశ్వరరావు, పొన్నగంటి వెంకటేశ్వర్లు, వలేటి రవి , కూరపాటి రమేష్ , ఎం. సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.





## కందుకూరు పట్టణ శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, వైసీపీ కార్యాలయంలో ఘనంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు

**- నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బుర్రా మధుసూదన్ యాదవ్**









కందుకూరు : కందుకూరు పట్టణ శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కందుకూరు నియోజకవర్గ ప్రజలపై ఆ అంకమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుని ఈ కొత్త సంవత్సరంలో కందుకూరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటూ కందుకూరు నియోజకవర్గంలోని వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగినది. నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి శ్రేణులు ప్రతి గ్రామము నుండి స్వచ్ఛందంగా తరలివచ్చి బుర్రా మధుసూదన్ యాదవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దృశ్యాలవాతో సన్మానం చేస్తూ పూల గుత్తులను అందిస్తూ మిఠాయిలు పంచుకుంటూ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరి సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు . ముందుగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఈ నూతన సంవత్సర శుభములు, వెలుగులు నియోజకవర్గ ప్రజల జీవితాల్లో నిండాలని ఆకాంక్షిస్తున్నానని ప్రజలందరూ నూతన సంవత్సరములో ఆయురారోగ్యాలతోటి అష్టైశ్వర్యాలతోటి సుఖసంతోషాలతోటి జీవించాలని మనసారా కోరుకుంటున్నానని నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ నూతన సంవత్సర కేకును వైయస్సార్ కుటుంబ సభ్యుల సమక్షంలో కట్ చేసి విచ్చేసిన సభ్యులందరికీ పంపిణీ చేయించారు. నియోజకవర్గంలో నలుమూలల నుండి తనకు శుభాకాంక్షలు తెలియజేయటానికి విచ్చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులకు బుర్రా మధుసూదన్ యాదవ్ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రేమపూర్వకంగా ఆహ్వానించి నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రేమవిందు అందరితో పంచుకుని న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు.